విశాలాంధ్ర
వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం, 6 జూన్ 2025 | 8 పేజీలు



ప్రజలందరూ జనాభా నిర్వహణలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలోని ప్రజలందరూ జనాభా నిర్వహణ విధానంలో అభిప్రాయాలను ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఈనెల 01 నుండి 20వరకు ప్రజలు తమ విలువైన అభిప్రాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో కలెక్టర్ జనాభా నిర్వహణ విధానం పై ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా పెరుగుదల శాతం గత కొన్ని సంవత్సరాల నుండి తగ్గుతూ ఉన్న నేపథ్యంలో జనాభా నిర్వహణ పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా నిర్వహణ విధానంపై అన్నమయ్య జిల్లా ప్రజలందరూ వారి విలువైన అభిప్రాయాలను అందించి జనాభా నిర్వహణ విధానంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా స్వర్ణాంధ్ర. ఏపీ.జీఓవి.పీఎంపీ అనే వెబ్సైట్ లో తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకట్, డిఎం అండ్ హెచ్ ఓ ఉషశ్రీ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్ కుమార్, పిడి డిఆర్డిఏ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యతకాదు, వ్యక్తిగత బాధ్యత

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- వైవియూ ప్రాంగణంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం,
- వన మహోత్సవం - 2025 లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- డిఎఫ్ఓతో కలిసి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: మొక్కలను పెంచి పచ్చదనాన్ని పంచే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగానే కాకుండా.. వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. "హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా జూన్ 5వ తేదీ నుండి జర్తీక మాసం వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవాన్ని గురువారం యోగివేమన యూనివర్సిటీ ప్రాంగణంలో శ్రీకారం చుట్టడం జరిగింది. జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, గౌరవ అతిథులుగా డిఎఫ్ఓ వినీత్ కుమార్ (టెరిటోరియల్), డిఎఫ్ఓ (సామాజిక వన్య అటవీ సంరక్షణ), కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, వైవియూ రిజిస్ట్రార్ పద్మ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, డిపివో రాజ్యలక్ష్మిలు హాజరై.. వారి పేర్లతో కేటాయించిన స్థలంలో అడవి జాతి మొక్కలు నాటి 'హరితాంధ్ర ప్రదేశ్' లక్ష్య సాధనకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి తల్లిలాంటిదని, ప్రకృతికి ప్రాణాదారం అయిన చెట్లు ప్రాణికోటికి ప్రాణాదారం అని.. మొక్కల యొక్క విశిష్టతను క్షుణ్ణంగా తెలియజేశారు. పర్యావరణం పరంగా గతంలో జరిగిన నష్టాలను పూరించే దిశగా ఈ తరం యువత సమాజాన్ని పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు. హరితాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి ఇల్లు, ప్రతీ ఊరూ పచ్చదనంతో సింగారిద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖతో

కార్బన్ పౌడర్‌తో కాలుష్యం!

- పట్టించుకోని అధికారులు
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు

కాలక్రమేణా ప్రభుత్వ శాఖలు తమ విధులను నిర్వర్తించడంలో ఎంతటి ఉదాసీనతను ప్రదర్శిస్తున్నాయో చెప్పేందుకు వీలు లేకుండా పోతోంది. చట్టాలకు, నిబంధనలకు వ్యతిరేకంగా ఎంతటి అక్రమాలు కొనసాగుతున్నా పట్టించుకొనే వారు కరువయ్యారు. పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల ఇప్పటికే కాలుష్యానికి నిలయంగా మారింది. తాజాగా ఎలాంటి అనుమతులు లేని కార్బన్ పౌడర్ కూడా ఈ ప్రాంత వాసుల ఆరోగ్యాలపై ప్రభావం చూపడం కనిపిస్తోంది.

సుదూర ప్రాంతాలైన చెన్నై, నెల్లూరు, చిత్తూరు ప్రాంతాల నుండి పెద్ద పెద్ద బస్తాల్లో కార్బన్ పౌడర్ తెప్పిస్తున్నారు. ఇక్కడ తొలుత క్రేన్ సాయంతో అన్‌లోడ్ చేసి పిదప వెయిట్‌లెస్ కార్బన్ పౌడర్‌లో బరువు కలిగిన ఇతర పౌడర్‌ను కలిపి ట్యాంకర్లు, లారీల ద్వారా సిమెంటు పరిశ్రమలకు చేర వేస్తున్నారు.

2 లో

- విశాలాంధ్ర-యర్రగుంట్ల

విచ్చలవిడిగా హోర్డింగ్‌లు

- పంచాయతీ ఆదాయానికి గండి
- అధికారుల పర్యవేక్షణ కరవు

గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రచార బోర్డులు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో విచ్చలవిడిగా హోర్డింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. ఇటీవల కాలంలో వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలతో పాటు కొద్దిపాటి నుంచి భారీస్థాయిలో నిర్వహించే కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది.

2 లో

- విశాలాంధ్ర-గాలివీడు

రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓ మృతి

3 లో

ఏపీ ప్రజల చారిత్రాత్మక తీర్పుకు ఏడాది పూర్తి

- ల్యాండ్, శ్యాండ్, వైన్, రెడ్ శాండిల్ మాఫియాకు విముక్తి దినం
- కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు
- మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా

2 లో

డీఎస్సీ పరీక్షకు పగడ్బందీగా ఏర్పాట్లు

2 లో

విచ్చలవిడిగా హోర్డింగులు

మొదటి పేజీ తరువాయి

దీంతో నిబంధనలకు నీళ్లొదిలి ఇష్టారాజ్యంగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అంతేగాక నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న భారీ సైజుల హోర్డింగ్ గాలి వీచినప్పుడు, భారీ వర్షం కురిసినప్పుడు కూలిపోతున్నాయి. అనుమతుల విషయంలో చదరపు అడుగుకు చొప్పున ధరల్ని నిర్ణయించి పంచాయతీ అధికారులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. అనుమతులు పొందిన వారు ఆర్థిక సంవత్సరం మొదలుకుని చివరి వరకు కొనసాగించవచ్చు. నిబంధనల విషయానికొస్తే హోర్డింగులు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసేటప్పుడు వాహనదారులు, పాదచారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగినంత ఎత్తు, దూరంలో ఏర్పాటు చెయ్యాలి. అయితే నిబంధనలకు నీళ్లొదిలిన ప్రచారకర్తలు విచ్చలవిడిగా ప్రచార హోర్డింగులను ఏర్పాటు చెయ్యడం కొసమెరుపు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అనుమతులు తప్పనిసరి..

- జవహర్ బాబు, ఎంపిడిఓ, గాలివీడు

మండలపరిధిలో ప్రధాన రహదారి వెంబడి హోర్డింగులు, భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చెయ్యాలంటే గ్రామపంచాయతీల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతులు తీసుకోనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అంతేగాక అనుమతులతో పాటు హోర్డింగుల ఏర్పాటులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

కార్బన్ పౌడర్‌తో కాలుష్యం!

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన నిల్వ కేంద్రాలను సదరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండానే ఏర్పాటు చేసుకోవడం, వీటి ద్వారా కాలుష్యం నెలకొని ప్రజలకు ఇబ్బందులు ఏర్పడడం జరుగుతోంది. పట్టణ శివారు స్థానిక ముద్దనూరు రోడ్డులోని నాపరాళ్ల గనుల్లో కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. నిజానికి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇలాంటి నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం. కార్బన్ పౌడర్‌ను ఇక్కడ నిల్వ చేసి ఆపై ట్యాంకర్లు, లారీల ద్వారా సిమెంటు పరిశ్రమలకు రవాణా చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని ఓ రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్త కొనసాగిస్తుండడం గమనార్హం. కాగా జిల్లా కేంద్రంలోని వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు పలువురు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సంబందిత అధికారులు వెంటనే స్పందించని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని వారు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో, లేదో వేచిచూద్దాం.

డీఎస్సీ పరీక్షకు పగడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో 06 కేంద్రాలలో మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహణకు పొగడ్బందీగా ఏర్పాట్లు చేశామని పరీక్ష నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నామని, మెగా డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒకటిన్నర గంట ముందే పరీక్ష హాలుకు చేరుకోవాలని, నిర్ణీత సమయానికి మించి నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబడరని, పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో నిర్వహించబోయే మెగా డీఎస్సీ పరీక్ష పై పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం 6 కేంద్రాలలో ఈనెల 6 నుండి జూన్ 27 వరకు మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. మొత్తం 17851 మంది మెగా డీఎస్సీ పరీక్షకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. మదనపల్లెలో మూడు కేంద్రాలు, రాజంపేటలో ఒక కేంద్రం, రాయచోటిలో రెండు కేంద్రాలలో మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ పరీక్షను నిర్వహించేందుకు రెవెన్యూ, పోలీసు, ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిన్ననే జరిగిందని పేర్కొన్నారు. డీఎస్సీ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నామని, ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి 12గంటల వరకు తర్వాత మధ్యాహ్నం 02:30 నుండి 05 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈవో సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు, పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యతకాదు, వ్యక్తిగత బాధ్యత

మొదటి పేజీ తరువాయి

కలిసి జూన్ 5 పర్యావరణ దినోత్సవం రోజు నుండి వచ్చే కార్తీక మాసం వరకు వర్షాలు విరివిగా కురిసే సీజన్ కావడంతో ఈ వన మహోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదే స్పూర్తితో.. మన జిల్లాలో దాదాపు 4 కోట్ల మొక్కలను నాటే లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. డిఎఫ్ఓ వినీత్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా విస్తీర్ణంలో అడవులు 33% విస్తరించి ఉన్నాయని, అటవీ విస్తీర్ణంలో జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం అడవుల్లో 28.47% ఉన్న పచ్చదనాన్ని 33% శాతంకు పెంచేందుకు సామాజిక అడవుల పెంపకం ద్వారా, గ్రామీణ ఉపాధి హామీ పథకం భాగస్వామ్యంతో ప్రజలకు ఓ వైపు ఉపాధి కల్పిస్తూనే.. పచ్చదనాన్ని పెంచడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టే వనమహోత్సవం ద్వారా.. జిల్లాలో 4 లక్షలకు మించి విస్తృతంగా మొక్కలు నాటి.. 33% ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 50% కు పెంచేందుకు కృషి చేస్తాం అన్నారు. అనంతరం వనమహోత్సవం సందర్భంగా.. జిల్లా అటవీశాఖ వారు హరితాంధ్ర ప్రదేశ్ సాధనకు.. పచ్చని చెట్లే ప్రగతికి సోపాన మార్గాలని గుర్తెరిగి.. ప్రకృతి సమతుల్యతలకు అనుగుణంగా.. ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగ పరుస్తాం. వనాలను నరకబోము.. నరకనివ్వము. ప్రతి ఇంటా, ప్రతి ఊరా.. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తామని.. కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ, అటవీశాఖ, డ్వామా, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రజల చారిత్రాత్మక తీర్పుకు ఏడాది పూర్తి

విశాలాంధ్ర-మదనపల్లె: ఏపీ ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చి నేటికి ఏడాది పూర్తయిందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు. గురువారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ల్యాండ్,శ్యాండ్,వైన్, శాండిల్‌కు విముక్తి దినమని,ప్రజల ఆస్తులకు హక్కులు కల్పించిన దినమని పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన దినమన్నారు.వెన్నుపోటు పొడవడం వైఎస్ఆర్సిపికే సొంతమని హితవు పలికారు. /గత వైసిపి అరాచకాలు,కూటమి ప్రభుత్వ అభివృద్ధిపై మాట్లాడాలంటే వేదిక చెప్పండని సవాల్ విసిరారు.వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలకు వెన్నుపోటు పొడిచి లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు.అవినీతిపరుల అందరి చరిత్ర ప్రభుత్వం వద్ద ఉందన్నారు. సమాజానికి పట్టిన చీడపురుగులు వైసిపి నాయకులని, మాట్లాడే అర్హత కూడా వారికి లేదన్నారు. మదనపల్లె - చిత్తూరు మార్గంలో సుమారు 50ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసిన చరిత్ర వారికే దక్కిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు తూట్లు పొడిచి నిధులను పక్కదారి పట్టించలేదా అని నిలదీశారు. అంతే కాకుండా వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం చేయలేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక్కరోజైనా సీఎంఓ నడిపారా అని పేర్కొన్నారు. బాధిత పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన పాపాన పోలేదన్నారు. వైయస్సార్సిపి జన్మహక్కు వెన్నుపోటు అని, టీవీ యాంకర్ శ్యామలతో యాంకరింగ్ చేపించడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని వైఎస్ఆర్సిపి ఖూనీ చేస్తే 50వేల ఎకరాల్లో అమరావతి రాజధాని నిర్మాణం కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేస్తే,అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నియోజకవర్గంలో 40 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ప్రకటించారు.రాష్ట్ర ఖజానా ఖాళీ అయిన వివిధ రూపాల్లో నిధులు సమీకరించి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.టిప్పర్ ఇసుకను 20 వేలకు అమ్మితే ఆ వాహనం ఆర్.సి, ఎఫ్.సి క్యాన్సిల్ చేసి,వాహనాన్ని సీజ్ చేయిస్తామని హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ 16 వేలకుపైగా అమ్మకూడదని స్పష్టం చేశారు.అనంతరం రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ బటన్ నొక్కి ప్రజలకు డబ్బులు వేస్తే అదే బటన్ నొక్కి ఓటర్ తమకు వెన్నుపోటు పొడిచారని వెన్నుపోటు దినం పాటించడం దురదృష్టకరమన్నారు. హెలికాప్టర్ ప్రమాదంలో తండ్రి మరణిస్తే శవాన్ని పక్కన పెట్టుకొని సీఎం కుర్చీ కోసం సంతకాలు చేపించిన వ్యక్తి వెన్నుపోటు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సీనియర్ నాయకులు మోడెం సిద్దప్ప,ఎస్.ఎం.రఫీ,రాటకొండ మధుబాబు, నవీన్ చౌదరి,బాలు స్వామి, రాధమ్మ, బైగారి భారతి నాయుడులు మాట్లాడుతూ ఏపీలో విధ్వంసకర పాలనకు జూన్ 4తో తెరపడిందని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం శూన్యమన్నారు.వైఎస్ఆర్సిపి ఇప్పటికైనా వైఖరి మార్చుకోకుంటే ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసలి కుంట నాగయ్య, నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), బోనాసి జాన్ బాబు,జంగాల వెంకటరమణ, నీలకంఠ, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, వేమయ్య, నాదెళ్ల శివ, బావాజాన్, ద్యాన్స్ రెడ్డెన్న, గౌస్ అజాం,జెసిబి మధుసూదన్ రెడ్డి, చెంద్రాయుడు, మస్తాన్ వలి, జెసిబి వేణు, బండి పవన్ కుమార్, రామిశెట్టి రెడ్డి కేశవ, బాలమణి శేఖర్, పసుపులేటి వినోద్ కుమార్, మనిగే భాస్కర్ నాయుడు, డబ్బిగాళ్ల భాస్కర్, డి.రమేష్ రెడ్డి,జివి నాయుడు, విజయమ్మ, హసీనాతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంప్ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు శాఖ గ్రంధాలయం నందు ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు మరియు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, జింకా సుబ్రమణ్యం, రాయలసీమ కాలేజ్ లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాడా మునిశేఖర్ రెడ్డి, ఆర్టీపీ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, సాహితీవేత్త చాపాడు ఎంఈఓ వంశీకృష్ణలు హాజరయ్యారు. ముఖ్యంగా ఈ సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశానికి డీఎస్పీ పి.భావన వాట్సాప్ ద్వారా విద్యార్థులకు మెసేజ్ పంపించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మొక్కల పెంపకం గురించి వివరించారు. మనం ప్రతి పుట్టినరోజుకు, పెళ్లి రోజుకు ఒక చెట్టు నాటడం వల్ల బావితరాల వారికి ఆక్సిజన్ అందుబాటులో ఉంటుందని లేకపోతే మనం కూడ ఢిల్లీలో లాగా చిన్న సిలిండర్‌ను మోయవలసి వస్తుంది అన్నారు. కాబట్టి భావితరాల వారికి పర్యావరణ పరిరక్షణ నిమిత్తం సమాజాన్ని చెట్ల పెంపకాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు మాట్లాడుతూ ప్రతి రోజు పది లైన్లు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఆ అలవాటును తూచా తప్పకుండా పాటిస్తే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు చాడా మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీ హ్యాపీ, బీ కాన్ఫిడెన్స్, బి బ్రేవ్, బికేర్‌ఫుల్, ఓర్పుగా, చురుకుగా, ధైర్యంగా జాగ్రత్తగా, నవ్వుతూ పట్టుదలగా ఉండాలని తెలిపారు. ఇవన్నీ ఉండాలి అంటే ఒక ఎడ్యుకేషన్ మాత్రమే మనకు వీటిన్నింటిని అందిస్తుందని విద్యార్థులను తెలిపారు. ఉపాధ్యాయులు గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాన్సన్‌ట్రేషన్‌తో ప్రతి రోజు ఒక అర్ధగంట చదివి జిరాఫీ చెస్ ఆడితే కాన్సన్ట్రేషన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. అనంతరం సమ్మర్ క్యాంప్‌లో వివిధ సబ్జెక్టులు బోధించిన రిసోర్స్ పర్సన్‌కు శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ పోటీ అంగా స్వర్ణాంధ్ర 2047 డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ అండ్ క్విజ్ మొదలగు కాంపిటీషన్‌లలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి టి.తిరుపతమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంధాలయ పాఠకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



విశాలాంధ్ర-వాల్మీకిపురం: పచ్చదనం- పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని డీఎల్డీవో అమరనాథరెడ్డి అన్నారు గురువారం ప్రపంచపర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఏపీ మైనార్టీ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలునాటి నీరుపోశారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డీఎల్డీవో మాట్లాడుతూ సమాజంలో పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు ప్రకృతి వనరులు అందాలంటే ఇప్పటి నుంచినే మనం పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, అంతటితో వదిలేయకుండా మొక్కను నాటి నీరుపోసి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహరరాజు, ఈవోఆర్డీ సుధాకరరెడ్డి, పంచాయతీ ఈవో రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-లింగాల: అనారోగ్యంతో ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం తాతిరెడ్డి పల్లె గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మృతుడి బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల మండలం తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గురువి రెడ్డి శివారెడ్డి వయసు 60 సంవత్సరాలు, అనునతను గురువారం ఉదయం తెల్లవారుజామున సుమారు ఐదు గంటలకు తన ఇంటి నందు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరి వేసుకుని చనిపోయిన శివారెడ్డికి కొడుకు కూతురు సంతానం. సుమారు 15 సంవత్సరాల కిందట తన భార్య ఆక్సిడెంట్ లో చనిపోయింది. తన కుమారునికి 10 సంవత్సరాల కిందట వివాహం చేయగా పెళ్లయిన కొద్ది రోజులకే విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. తర్వాత శివారెడ్డి తన కూతురిని ముదిగుబ్బ మండలంలో నిదొరిగిల్లు గ్రామానికి ఇచ్చి వివాహం చేశాడు. అప్పటినుంచి శివారెడ్డి తన తల్లి గంగమ్మ మాత్రమే తమ ఇంటిలో ఉంటున్నారు. శివారెడ్డి తల్లి అయిన గంగమ్మ వృద్ధాప్యం వల్ల నడవలేని పరిస్థితిలో ఉంటుంది తన తల్లిని ఆలనా పాలన మొత్తం శివారెడ్డి మాత్రమే చూసుకుంటూ ఉంటాడు. కానీ శివారెడ్డికి కొన్ని రోజుల కింద గొంతు నొప్పి ఎక్కువగా వుండి గొంతు వాపు వచ్చినది. శివారెడ్డి బెంగళూరుకు వెళ్లి ఆసుపత్రి నందు చూపించుకోగా వాళ్లు దీనికి ఆపరేషన్ చేయాలి అని చెప్పి చెప్పినారు అప్పటినుంచి శివారెడ్డి ఈ వయసులో ఈ ఒంటరి జీవితంలో మళ్లీ ఆపరేషన్ చేపించుకోలేను. ఆపరేషన్ చేయించుకుంటే తనను చూసుకునే దిక్కు కూడా లేదు అని చాలా మందితో బాధపడుతూ ఉండేవాడు. ఈ కారణం వల్ల ఈ తెల్లవారుజామున తన ఇంటి నందు గల దూలానికి ఒక తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

విశాలాంధ్ర-పులివెందుల: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్టేజ్ హౌస్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా, టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి నల్ల గారి భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. కనీసం మూడు లేదా నాలుగు సంవత్సరాల పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటే అవి చెట్లుగా అవతరిస్తాయి అన్నారు. వృక్ష సంపద పుష్కలంగా ఉంటే బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయని తద్వారా వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు సాగు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. భావితరాల వారికి చక్కటి వాతావరణం అందించిన వారం అవుతామన్నారు. అరుదైన మన వృక్ష సంపదను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ సచివాలయ సిబ్బంది ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో..

పులివెందుల పట్టణ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి మార్గాలు అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. పోటీలలో విజేతలకు ఇంచార్జి అసోసియేట్ డీన్ డా. జయమ్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. జయమ్మ ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేయడానికి మార్గాలు, ప్లాస్టిక్ కాలుష్య పరిష్కారానికి మొదటి అడుగు ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలో నేర్చుకోవడం చాల అవసరమని తెలియజేశారు, మన భూమిని పరిశుభ్రమైన ప్రదేశంగా ఉంచడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, వ్యర్థాలను సరిగ్గా రీసైక్లింగ్, పునర్వినియోగం పద్ధతులను ఉపయోగించి కాలుష్యాన్ని తగించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.రాజేష్, ఇ.ఆర్ నజ్మా హఫీజా, డా.జాకీర్ బాషా, ఇ.ఆర్.యన్వి. సుబ్బారెడ్డి, డా.రాజశేఖర్, బి.మాధవీలత పాల్గొన్నారు. కాలేజీ లోని జామున్ ప్లాంటేషన్ ఫీల్డ్ లో నేరుడు మొక్కలను విద్యార్థుల చేత నాటించారు.

బిజెపి ఆధ్వర్యంలో..

పులివెందుల ఆర్డీఓ ఆఫీసు ప్రాంగణంలో వన మహోత్సవం సందర్భంగా గురువారం బిజెపి ఆధ్వర్యంలో మొక్కల నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా రాష్ట్ర సంస్కృత శాఖ కన్వీనర్ భానుప్రకాశ్, పులివెందుల బీజేపీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. పచ్చని చెట్లు-ప్రగతికి మెట్టు అన్న సూక్తిని స్ఫూర్తిదాయకం చేసుకుని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఏవో వినోద్,,ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కిసాన్ మోర్చా ఉపేంద్ర రెడ్డి, తిరుపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

లింగాలలో..

లింగాల మండలం కామసముద్రం పంచాయతీ పరిధిలోని కమ్మవారిల్లె గ్రామంలో గురువారం ప్రపంప పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మవారిపల్లె దగ్గర ఉన్న శివాలయం గుడి ఆవరణంలో బ్లాక్ ప్లాంటేషన్ కింద సుమారు 500 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత గురించి అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పోతిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, టిడిపి మండల కన్వీనరు యమ్మనూరు విశ్వనాథరెడ్డి, దేవి రెడ్డి గురివి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మాధవరెడ్డి, గ్రామ ప్రజలు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప: వైద్య ఆరోగ్యశాఖలో జరిగేటువంటి బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని రీజనల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ జోన్ 4 కడప వారిని ఏపీ పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జంబారపు ఆహారున్ మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారికి సమర్పించినటువంటి వినతి పత్రంలో ఇంకా కొన్ని కేడర్ల లాంగ్ స్టాండింగ్ సీనియార్టీ లిస్టు రావాల్సి ఉందని సత్వరమే ప్రకటించాలని కొరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్రపురెడ్డి శ్రీనివాసులురెడ్డి,

జిల్లా కార్యదర్శి మహబూబ్ బాష, కోశాధికారి జనార్ధన్ జోనల్ జాయంట్ సెక్రటరి రాఘవెంద్ర రాజు, సుధాకర రాజు జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ శ్రీనివాసులు నాయక్ , జయరామయ్య తాలూకా జాయంట్ సెక్రటరి జయరత్నమ్మ పాల్గొన్నారు.

వైభవంగా యర్రంశెట్టి హరిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల కేంద్రం టౌన్ లోని ఇంద్ర బస్ షెల్టర్ లో గురువారం ఉదయం జనసేనపార్టీ కువైట్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు యర్రంశెట్టి సేవా సంస్థ వ్యవస్థాపకులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ జన్మదిన వేడుకలు సిరియాల శివకుమార్ అద్వర్యంలో జనసేనపార్టీ కార్యకర్తల, అభిమానుల, శ్రేయోభిలాషుల మధ్య అత్యంత వైభవంగా జన్మదిన వేడుకలు జరిగాయి.కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి మానవత్వం చాటుకున్నారు. యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అబిమానుల ఆశీర్వదించారు. జనసేనపార్టీ నాయకులు ముత్యాల కిషోర్

కుమార్, నాగోలు అమర్ నాథ్, ముత్యాల్ హయాన్, పగడాల మణిప్రసాద్, శ్రీరాం ప్రకాష్,కనుపర్తి శంకరయ్య, దాసరి సురేంద్ర, జీవన్, సాయి, చరణ్, కనుపర్తి సంపత్, కూని కృష్ణ, దాసరి పృధ్వీరాజ్, మహేష్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు. జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ నివారణ కొరకు ర్యాలీ

విశాలాంధ్ర-కడప: ప్లాస్టిక్ నివారించేందుకు పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం నగరంలోని మారుతి నగర్ లోని పీహెచ్సీ సెంటర్ వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిమ్స్ హెచ్ఓడి డాక్టర్ గోపికృష్ణ, హాజరై మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరం అన్నారు. కాలుష్య నివారణ కొరకు ప్రతి ఒక్కరు చెట్లు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా పెరుగుతున్న జనాభా కొది ప్లాస్టిక్ వాడకం ఎక్కువ అయిందన్నారు ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ నివారణ కొరకు ఎన్ని అవగాహన సదస్సు కల్పించినప్పటికీ

ప్రజలు వాడుతూనే ఉన్నారన్నారు. ప్లాస్టిక్ వాడి పడేసిన తర్వాత ఎక్కువ రోజులు భూమిలోనే నిల్వ ఉండడం వలన పర్యావరణానికి హానికరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెనర్జీ, డాక్టర్ డి సురేష్ రెడ్డి, డాక్టర్ ఏ దివ్యశ్రీ, డాక్టర్ పి జీవన ప్రియ, డాక్టర్ హర్షిత, డాక్టర్ వి లక్ష్మీదేవి, డాక్టర్ ఏ పవన్ కుమార్, డాక్టర్ అఖిల్, డాక్టర్ విష్ణు ప్రియ, వర్షిత, డాక్టర్ ఎస్ ప్రశాంత్ వర్ధన్, ఆర్ ప్రసన్న లత, ఆర్ సుబ్బరాయుడు. మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామ పంచాయతీలోని చలంపాలెం గ్రామంలో సుమారు 8 సంవత్సరాల తరువాత గురువారం గ్రామ పెద్దల అద్వర్యంలో గంగమ్మతల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. చలంపాలెం కుటుంబీకులు ఇంటి నుంచి తెచ్చిన పట్టుచీర, సారె, పసుపు, కుంకుమలతో అలంకరించి అమ్మ వారిని ప్రతిష్టించారు. అక్కడ నుండి జాతర ప్రారంభమైంది. తొలిపూజకు పట్టణంలోని ప్రముఖులు, స్థానికులు హజరై అమ్మవారిని దర్శించుకున్నారు. బయటి ప్రాంతాల నుంచి తెప్పించిన డ్రమ్ము స్థానికులను ఆకట్టుకున్నాయి. బాణా సంచా కాల్చి సంబరాలు

జరుపుకున్నారు. బయటి ప్రాంతాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మ వారిని పూలతో అలం కరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చలంపాలెంలో పండుగ వాతావరణం ఏర్పడింది. పోలోపల్లి కృష్ణంరాజు, తన యులు ధనంజయరాజు, కుటుంబ సభ్యులు, రామచంద్రరాజు, గ్రామ పెద్దలు, మరియు వెంకటసుబ్బారెడ్డి,ఎడికి రామచంద్రయ్య, పాత్రికేయులు వంకర సుబ్రమణ్యం, ముద్దలూరు శివశంకర్ రాజు, రుద్రరాజు విజయ్ కుమార్ రాజు, చంగల్ రాజు, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు.గంగమ్మ జాతరకు హాజరైన ముఖ్యులకు చలంపాలెం గ్రామస్తులు ఆహ్వానం పలికారు.

విరివిగా చెట్లను పెంచడం పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-రామాపురం: మండల వ్యాప్తంగా చెట్లను నాటి విరివిగా పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉపాధి హామీ ఎపిఓ పెంచలయ్య పేర్కొన్నాడు మండలంలో ఉపాధి హామీ పథకం లో చేపట్టిన పనుల ఫారం ఫాండ్స్ పనుల బండ్ పైన నీటి సౌకర్యం ఉన్న 52 చోట్ల గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు రాచపల్లి పంచాయతీ లోని యూపీ స్కూల్ ఆవరణంలో ఫారెస్ట్ అధికారులు వంగిమల ఫారెస్ట్ సెక్షన్ అధికారి భరణి కుమార్ ఆధ్వర్యంలో గ్రామటిడిపి నాయకులుతో కలసి మొక్కలు నాటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లు ఎంత అవసరమన్నారు ప్రాణకోటి జీవించడానికి ఆక్సిజన్ చెట్ల నుండి వస్తుందని సకాలంలో వర్షాలు కురవాలన్నా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడి కేంద్రాల ఆవరణలో రైతులు తమ పొలాల గట్ల పైన ఇళ్ల వద్ద కాలి స్థలాల్లో చెట్లను పెంచాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఫారెస్ట్ అధికారులు సిబ్బంది రాచపల్లిటిడిపి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓ మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం మండలం రామచంద్రాపురం సమీపాన కడప-తాడిపత్రి జాతీయ రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓ ఈశ్వరయ్య మృతి చెందాడు. మండలంలోని సరిపిరాల సచివాలయంలో ఇన్‌చార్జి వీఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య కమలాపురం వైపు ద్విచక్రవాహనంలో వస్తుండగా వెనుకవైపు లారీ ఢీకొనడంతో ఈశ్వరయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఈశ్వరయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వాహనాన్ని నడుపుతున్న డీలర్ నాని స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-వీరబల్లి: మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. స్వచ్ఛమైన, అహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి ఒక్క మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి ఇవ్వడమే కాకుండా సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాల సిబ్బంది వెంకటరమణ, శ్రీహరినాయుడు, మాజీ లీగల్ కమిటీ సభ్యుడు విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఏడి త్యాగరాజు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని రైతు మార్కెట్ యార్డు, వెలుగు కార్యాలయం ఆవరణలో అన్నమయ్య జిల్లా వాణిజ్య వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ అధికారి త్యాగరాజు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి స్థలం పరిశీలించారు.రైతులకు అనుకూలంగా రైతు బజార్ ఏర్పాటు చేయడానికి 26లక్షలు ఎస్టిమేషన్ వేసామని పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, పలు రకాల పంటలు పండించే రైతులకు మరే ఇతర వ్యాపారాలకు కూడా అనుమతులు కల్పిస్తూ రైతులకు అండగా నిలవాలని అన్నారు. పీలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో సంప్రదించి టమోటా మార్కెట్ కు మళ్ళీ పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రహంతుల్లా, వనిత, అనురాధ, ఖాదర్, సురేష్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో దుకాణం ధ్వంసం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ ఆరవపల్లెలోని లక్ష్మీనరసింహ ఎలక్ట్రికల్ షాప్ ని జాసర్ అనే వ్యక్తి పాతకక్షలతో ధ్వంసం చేసినట్లు షాపు యజమాని అక్కి వెంకటరమణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్సై మాట్లాడుతూ మంగళవారం వెంకటరమణ తన షాపుని రాత్రి తొమ్మిదిన్నర గంటలకు మూసివేసి ఇంటికి వెళ్లాడని అన్నారు. సుమారు 11:30 గంటల సమయంలో జాసర్ తన షాప్ షటర్ పగలగొట్టి అక్రమంగా షాపులోనికి ప్రవేశించి, షాప్ లోని మొత్తం వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు పదివేల రూపాయలను తీసుకువెళ్లాడని ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జిఆర్‌టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మొక్కలు నాటిన హెల్పింగ్ మైండ్స్ బృందం

- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి జి ఆర్ టి హై స్కూల్ లో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం %ద% యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ మానవుడు జీవించాలన్నా, మనుగడ సాధించాలన్న మన చుట్టూ సహజ సిద్దమైన వాతావరణం పర్యావరణం ఉండాలన్నారు గాలి, నీరు ఉన్న చోట మొక్కలు, చెట్లు, జంతువులు ఉంటేనే దానిని సహజ సిద్ధమైన పర్యావరణం ప్రకృతి నియమాల ప్రకారం అనేక జీవజాతులు ప్రకృతిలో నివసిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా చెట్లు చాలా కీలకమైనవి.ప్రకృతిలో సహజంగా పెరిగిన ఎన్నో చెట్లను మనిషి తనకోసం తొలగిస్తున్నారని తెలిపారు. అందువలన మనిషి మరలా అటువంటి చెట్లు తయారుకావాలంటే కొన్ని సంవత్సరాల కాలం పడుతుందని తెలిపారు. చెట్లు, ఒక్కరోజులో పెరిగినవి కావని, ఏళ్ల నాటి నుండి మొక్కలుగా పెరిగి, చెట్లుగా ఎదిగి పెద్ద పెద్ద వృక్షాలుగా మారినటువంటివని, అటువంటి చెట్లు తొలగించే సమయానికి ఒక చెట్టుకు కనీసం పది మొక్కలు నాటి, వాటిని పెంచే ప్రయత్నం చేస్తే, అటువంటి చెట్లు భవిష్యత్తులో మానవ మనుగడకు అవసరమైనన్ని తయారుకాగలవు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి ఆర్టీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కో ఆర్డినేటర్ జగన్ మోహన్ ప్రధాన ఉపాధ్యాయురాలు తేజశ్రీ ఉపాధ్యాయులు కవిత,రమమని, సుప్రజా,తులసి,యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ సతీష్,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు రాజేష్, మధు, కిరణ్,చైతు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోనే తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కలికిరి, కోడూరు మండలాల తాసిల్దార్లు ప్రజల సమస్యల పరిష్కారానికి చూపిన కృషిని అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడూరు మండలం చియ్యవరం గ్రామస్తులు, తమ గ్రామంలో గత 25 ఏళ్లుగా పరిష్కరించబడని దారి సమస్య గురించి తాసిల్దార్ కు పిజిఆర్ఎస్ లో అర్జీ ద్వారా విన్నవించుకోగా తాసిల్దార్ మహబూబ్ చాంద్, గ్రామస్తులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించారని పేర్కొన్నారు. అలాగే కలికిరి మండలం పారపట్ల గ్రామంలోని కురువపల్లెలో గత 20 సంవత్సరాలుగా ఉన్న దారి సమస్యను ఆ గ్రామస్తులు రెవెన్యూ సదస్సులో అర్జీ ద్వారా విన్నవించుకోగా తాసిల్దార్ మహేశ్వరి బాయ్ ఈ దారి సమస్యను గ్రామస్తులతో మాట్లాడి శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం దొరకని దారి సమస్యలకు చర్చల ద్వారా పరిష్కారం చూపడంలో కోడూరు, కలికిరి మండలాల తాసిల్దార్ల నిబద్ధత, సమాజం పట్ల అంకిత భావాలను తెలియజేస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపండి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మంజుల అన్నారు. గురువారం మండలంలోని మూరేవాండ్లపల్లె పంచాయతీలో కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రీయవ్యవసాయంసాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు సదస్సును ఉద్దేశించి సేద్యవిభాగ శాస్త్రవేత్త సోమశేఖర్ వరి, వేరుశెనగ, కందిలో అనువైన వంగడాల వాటి సాగు గురించి రైతులకు వివరించారు సేంద్రీయ సాగు, నూతన వంగడాలు, అజొల్లా, వర్మీకం ఫోస్ట్ వాడకం తదితర అంశాలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించి, వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మాధురి, ఫార్మేనేజర్ అశోక్కుమార్రెడ్డి, వీఏఏ శివ, వీహెచ్ మహేష్, ఉపసర్పంచి ద్వారకనాథరెడ్డి, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణంలోని పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన వివాహానికి పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వాల్మీకిపురం టిడిపి పుర ప్రముఖులు నాయకులతో కలిసి హాజరై కార్యకర్తలకు అన్ని కార్యాల్లోనూ తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేంద్ర చారి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోసూరు చంద్రమౌళి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కోసూరు రమేష్ మురళి పివి నారాయణ తాహీర్ గోవిందు గంగులప్పా జయన్న మొదలైన వారు పాల్గొన్నారు.

సర్వభూపాల వాహనంపై గోవిందుడు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం రాత్రి స్వామి వారు సర్వభూపాల వాహనంపై భక్తులను కటాక్షించారు. రాత్రి 7గంటలకు వాహన సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

సర్వభూపాల వాహనం – యశోప్రాప్తి:

సర్వభూపాల అంటే రాజులందరు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని ఈ వాహనసేవ నుంచి గ్రహించవచ్చు. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఎఫ్ఏ అండ్ సిఏవో ఓ.బాలాజీ, డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఏవీఎస్వో మోహన్‌రెడ్డి, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల పరిధిలోని దేవపట్ల గ్రామం గంగన్నగారిఇండ్ల సమీపంలో గురువారం స్కూటర్ను కారు ఢీకొన్న సంఘటనలో ఒంటిమిట్ట దొరబాబు నాయుడు అనే యువకునికి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు రౌతుకుంట గ్రామం పోతువాండ్లపల్లికు చెందిన దొరబాబునాయుడు తమ బంధువుల పిల్లల బియ్యం కార్డు, ఆధార్, ఈ కేవైసీ అప్డేట్ కొరకు శెట్టిపల్లి సచివాలయానికి వెళ్లారు. పని ముగించుకొని తమ స్వగ్రామానికి తిరిగి వస్తుండగా శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి శెట్టిపల్లి నుండి కార్ డ్రైవ్ చేసుకుంటూ వచ్చి గంగన్నగారి ఇండ్ల సమీపంలో స్కూటర్ను వెనుక వైపు ఢీకొనడంతో పిల్లలకు స్వల్ప గాయాలు కాగా దొరబాబుకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దొరబాబుకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కొరకు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాదుల్లా తెలిపారు.

విద్యారంగంలో యువత ప్రతిభ చూపితేనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: విద్యారంగంలో యువత ప్రతిభ చూపితేనే మునుముందు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయా ధికారి రమాపతి అన్నారు. గ్రంథాలయంలో గత 40 రోజుల పాటు జరిగిన వేసవి శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా గురువారం గ్రంథాలయ ఆవరణలో వేసవి శిక్షణా తరగతులు ముగింపు శిక్షణా సమా వేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శిక్షణా తరగ తులలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి మెమోంటోలతో పాటు ప్రశం సాపత్రాలను అందజేశారు విద్యార్థులు చిన్న వయస్సు నుంచినే పుస్తకాలు చదవడం నేర్చుకోవాలని, తద్వారా ప్రపంచంలో జరిగే కొత్త కొత్త విషయాలను తెలుసుకో వచ్చునని, పోటీ పరీక్షల్లో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా భవిష్యత్తును బంగారు మయంచేసుకోవచ్చునని విద్యార్థు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది ప్రవీణ్, సుల్తానా, దుర్గ, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి అధ్యక్షతన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోనే సభవనంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జాషువా ప్రకటనలో తెలియజేశారు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖలో చేసిన పనులపై రెవిన్యూశాఖ త్రాగునీరు, పారిశుద్ధ్యపై గృహ నిర్మాణ శాఖ ఆరోగ్యం మరియు అందువ్యాధులపై విద్యపై వ్యవసాయం ఉద్యానవనం సిరికల్చర్ అనుబంధ శాఖపై పశు సంవర్ధక శాఖ మాత శిశు సంక్షేమ శాఖ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులపై విద్యుత్ వెలుగు మైనర్ ఇరిగేషన్ ఏపీ రోడ్ రవాణా శాఖ అధ్యక్షులు ప్రవేశపెట్టే ఇతర తీర్మానాలపై సమావేశం సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశానికి గౌరవ జడ్పిటిసి ఎంపిటిసి సభ్యులు సర్పంచులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సచివాలయస కార్యదర్శులు తప్పక హాజకాలని ఆయన పేర్కొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రథమ స్థానం ఇవ్వండి

సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ హబీబ్, ఈఓ గురుమోహన్

విశాలాంధ్ర -పీలేరు: పారిశుద్ధ్యానికి ప్రథమ స్థానం ఇవ్వాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు సర్పంచ్ హబీబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పీలేరు గ్రామపంచాయతీలో రోజురోజుకీ పారిశుధ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కార్మికులు పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రథమ ప్రధాన ఇవ్వాలని ఆదేశించారు. ఈఓ గురుమోహన్, వార్డు సభ్యులు, పంచాయతీ వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అదిత్యలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా మదనపల్లి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మొక్కల నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించవచ్చని అన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే పర్యావరణ%శీ% పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్ భాస్కర్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ టి అమర్నాథ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై అరుణ్ కుమార్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ మహేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి,సిబ్బంది, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి:సిఐ

విశాలాంధ్ర-నందలూరు: హిందూ, ముస్లిం సోదరులు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీ,ఐ బీ,వీ రమణ సూచిం చారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో మారమ్మ తల్లి జాతర, శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఉన్నాయని, అదేవిధంగా ఇదే సమయంలో బక్రీద్ పండుగ కూడా ఉందని పండుగలను ఎలాంటి తెలియజేశారు. గోవధ నేరమని ఎవరైనా గోవధకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఎస్సై మల్లికార్జున రెడ్డి, ఏఎస్ఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్, హిందూ, ముస్లిం సోదరులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లె :అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, కొత్తపల్లి పంచాయతీ, కొత్తిండ్లు కు చెందిన కొండయ్య కుమారుడు హరిప్రసాద్ (32) ఎలక్ట్రీషన్ గా పని చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఇతనికి భార్య నాగవేణి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా హరిప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం భార్య నాగవేణి, రెండేళ్ల కుమారున్ని అత్తగారిల్లు చదళ్లలోని బోయపల్లిలో వదిలి వచ్చాడు. అప్పటినుంచి తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తాలూకా పోలీసులు తెలిపారు.

సిఐ వైఖరి మార్చుకోకుండా ఉంటే ప్రజా ఉద్యమం తప్పదు

సిపిఐ జిల్లాకార్యదర్శి.పి.యల్.నరసింహులు

విశాలాంధ్ర-పీలేరు: ప్రజా సమస్యలు, లా అండ్ ఆర్డర్, పరిష్కారం చేయడంలో పీలేరు సిఐ సచివేత ధోరణితో ఉన్నందువలనే సమస్యలు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పియల్ నరసింహులు. అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాధితులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాసందర్భంలో ఫలితంగా బాధితులు ఉద్యమకారుల చెంత చేరి సహకారం కోరుతారని తెలిపారు. అందుకు స్పందించే ఉద్యమకారులు తమ వంతు బాధ్యతగా పోలీస్ స్టేషన్లో పరిష్కారానికి ప్రయత్నం చేస్తారని. ఈ ప్రయత్నాన్ని సానుకూలంగా స్వీకరించాలే కానీ ప్రతికూలంగా ఆలోచించి ఉద్యమకారుల పట్ల అనుచితంగా ప్రవర్తించినందువల్ల సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత జటిలమవుతుందన్నారు.సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి పిఎల్ వెంకటేష్ గత నాలుగు సంవత్సరాలుగా పీలేరు పోలీస్ స్టేషన్లో పరిష్కారం గాని సమస్య పైన చర్చించడానికి వస్తే ఈ సమస్యపై చర్చించకుండా వెంకటేష్ పై వ్యక్తిగత దూషణకు సిఐ పాలు పడ్డం సరి అయినది కాదని అన్నారు.ఈ పద్ధతి వల్ల బాధితులు మరింత కృంగిపోతారే గాని సమస్యలు పరిష్కారం కాదు.కావున ఇప్పటికైనా వామపక్ష ఉద్యమకారుల పట్ల ప్రజాసంఘాల నాయకుల పట్ల పీలేరు సిఐ ప్రవర్తన మారకుండా ఉంటే భవిష్యత్తులో తీవ్ర ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని పి.యల్.నరసింహులు తెలిపారు.

వృద్ధులను గుర్తించి గ్రామాలలో పర్యటించిన తాహశీల్దార్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేషన్ షాప్ వన్ డీలర్ రెవెన్యూ సిబ్బందితో కలిసి బ్రహ్మంగారిమఠం ఇన్చార్జి తహశీల్దార్ రాజ నరసింహ నరేంద్ర నరసన్న పల్లె గ్రామాలలో పర్యటించారు. రేషన్ లబ్దిదారులు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులను మంచాలకు పరిమితమైన వికలాంగులను గుర్తించి రేషన్ను ఇంటికే పంపించే విధంగా పరిశీలను చేపట్టారు. అనంతరం బ్రహ్మంగారి మఠం ఇన్చార్జి తహశీల్దార్ రాజ నరసింహ నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా అధికారులు ఉత్తర్వుల మేరకు ప్రతి రేషన్ షాపు, డీలర్లు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సరుకులను అందించాలని రేషన్ లబ్ధిదారులకు తూకాల్లో అన్యాయం జరిగిన డీలర్ వారి చేతివాటాన్ని ఉపయోగించిన వారిపై కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. వీరి వెంట టౌన్ విఆర్ఓ సుధాకర్, వీఆర్ఏలు, డీలర్లు రామసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు బస్సులకు

జరిమాన విధించడం మంచిదే

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు బస్సులకు ఫైన్ వేయడం మంచిదేనని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి సమయపాలన పాటించడం లేదని ప్రైవేటు బస్సులకు ఫైన్ వేసిన అధికారులకు అభినందనలు, అలాగే అదే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఈ మధ్య కాలంలో కడపలో జరిగిన అధికార పార్టీకి సంబంధించిన మహా నాడుకు మదనపల్లి నియోజకవర్గం నుంచి ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులు ఏ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పంపారో మదనపల్లి ఆర్టిఓ ప్రజలకు చెప్పాలని, ప్రైవేటు బస్సుల యజమానులకు ఒక రకంగా, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సుల పట్ల మరోలా వ్యవహరించడం పట్ల వెనుక ఉన్న రాజకీయ దురుద్దేశం ఏమిటని ప్రశ్నించారు.తప్పు ఎవరు చేసినా తప్పేనని, అందరి పట్ల ఆర్టీవో ఒకేలా చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రైవేటు బస్సుల యజమానులు కూడా సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులను మహానాడుకు పంపిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యంపై ఆర్టీఓ ఫైన్ వేయాలని కోరారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు పలువురి ప్రశంసలు

విశాలాంధ్ర-పీలేరు పట్టణ నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పురం రామ్మూర్తి కు పలువురు ప్రశంసలతో అభినందించారు. గతంలో కంటే భిన్నంగా రైతు మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయనకు పలువురు ఉద్యోగ సంఘాలు శాలువాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ గతంలో ఎంతోమంది మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా డైరెక్టర్లు గా పదవులు చేపట్టారని కానీ వారితో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాను సారం పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇచ్చి పదవులకు న్యాయం చేస్తారని ఇలాంటి వారితో మార్కెట్ కమిటీ అభివృద్ధి నోచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఐ విధులుకు ఆటంకం కలిగించలేదు

- టీయల్. వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు: విధులకు ఎప్పుడు ఆటంకం ఎప్పుడు కలిగించాలేదని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీ. యల్. వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల సిపిఐ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని అన్నారు.పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి అయిన తన పై కొన్ని ఆరోపణలు చేశారని అన్నారు. తను వ్యక్తిగత ప్రతిష్టలు పెంచుకునేందుకే వారి విధులు కు ఆటంకం కలిగిస్తున్నానని , ఫిర్యాదుదారులతో ఏకాంతంగా నేను బయటకు పొమ్మన్నాను అని చెప్పడంజరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న సిసి ఫుటేజ్ ని పరిశీలిస్తే ఉత్సవాలు తెలుస్తాయి కదా అని వారన్నారు వీటన్నిటి పైన తను మానవ హక్కుల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్, మెజిస్ట్రేట్ కోర్టు ను ఆశ్రయిస్తానని అన్నారు.తమ పట్ల వ్యవహరించిన తీరుకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

పర్యావరణాన్ని రక్షిద్దాం చెట్లను పెంచుదాం

విశాలాంధ్ర-మదనపల్లి పర్యావరణ దినోత్సవ సందర్భంగా తరిగొండ గ్రామంలో వాల్మీకి పురం మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ నౌషాద్ పంచాయతీ కార్యాలయంలో చెట్టు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్టు నాటి కాలుష్య నివారణ అరికట్టాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఒక చెట్టు నటన వల్ల రాష్ట్రవ్యాప్తంగా కాలుష్య నివారించవచ్చని రాబోయే తరాలకు మంచి వాతావరణాన్ని కల్పించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

రాయితీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-: పీలేరు : మండలంలోని రైతులకు 40 శాతం సబ్సిడీతో త్వరలో వేరుశనగ విత్తన కాయలను అందించనున్నారని అగ్రికల్చరల్ రమాదేవి తెలిపారు. తమ తమ గ్రామాల్లో రైతు సేవా కేంద్రానికి వెళ్లి భూమికి సంబంధించిన పాస్ బుక్, ఆధార్ కార్డు తో పాటు తమ దగ్గర ఉన్న చరవాణిని తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఓటిపి వస్తుందని దాని ప్రకారం రైతులకు విత్తన కాయలు పంపిణీ చేస్తామని అన్నారు.ఎకరా భూమి కలిగిన ప్రతి రైతుకు ప్రస్తుతానికి ఒక బస్తా వేరుశనగ విత్తనాలు అందించనున్నారని అదేవిధంగా ఎక్కువ భూమి ఉన్న వారికి రెండు బస్తాలు మాత్రమే ఇవ్వనున్నారని, తీసుకున్న రైతులు పంట సాగు చేయాలని అలా సాగు చేయని వారికి అన్నదాత పథకం వర్తించదని తెలిపారు. జిల్లా అధికారులు ఆదేశాలిస్తే త్వరలో రైతులకు సబ్సిడీ రూపంలో 30 కిలోలు వేరుశనగ నారాయణి రూ 1710, కె 6 రకం బస్తా 1674కు ఇస్తామని అగ్రికల్చరల్ ఏవో రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లి: రాష్ట్రంలో ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తరిగొండ గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా గుర్రంకొండ మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరియు ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని అలాగే బడుగు బలహీన మైనారిటీ వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తరపున క్షేత్ర సహాయకుడు సిరాజ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

- ఎంపిడిఓ జవహర్ బాబు

విశాలాంధ్ర-గాలివీడు: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎంపిడిఓ జవర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం గాలివీడులో ఉపాధి హామీ కూలీలతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఇమిడి ఉందన్నారు. ప్రాతీ ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడితేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం సాధ్యమన్నారు. ఏపీఓ రామచంద్ర, టీఏ నరేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ అక్బర్, కూలీలు పాల్గొన్నారు.

మెరుగైన జీవనోపాధుల కల్పనే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-వీరబల్లి: సంఘం సభ్యులకు మెరుగైన జీవనోపాదుల కల్పనే లక్ష్యంగా పనిచేయాలని వెలుగు ఏపియం ఖాదర్ వలి కోరారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన గ్రామ సమాఖ్యల సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం సమావేశంలో ఖచ్చితమైన జీవనోపాధుల ఏర్పాటుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యులందరితో జీవనోపాధుల ప్రణాళికలు ఖచ్చితత్వంతో ఆన్లైన్లో చూపించాలని తెలిపారు. ప్రతి సభ్యురాలు బయోమెట్రిక్, ఎఫ్.ఆర్.ఎస్. నమోదు చేసినప్పుడే ప్రభుత్వం కల్పించే రాయితీలు వారి వ్యక్తిగత ఖాతాలకు జమ అవుతాయన్నారు. సంఘాల సమావేశాలు, పుస్తక నిర్వహణ ప్రతి నెలా నిర్వహించి నప్పుడే మంచి గ్రేడ్ వస్తుందన్నారు. అనంతరం రాయచోటి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రమాదేవి మాట్లాడుతూ సంఘం బాధ్యతలు సభ్యులందరు చేసేటట్లు చూడాలని కోరారు. క్రమం తప్పకుండా పొదుపు రుణాల చెల్లింపులు ఉండాలని కోరారు. అర్హత గల సంఘాలకు వెంటనే రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సీసీలు కృష్ణయ్య, నాగేంద్ర, గంగాధరం, విఓఏలు పాల్గొన్నారు.

ఫోర్జరీ, దోపిడీ, బందిపోటు తరహా నేరం పట్ల

పోలీస్ చర్యలు నామమాత్రం

- నిరాశ్రయులుగా మారిన దళిత వృద్ధురాలు
- భూమన పిచ్చమ్మ కుటుంబాన్ని ఆదుకోండి..
- నివాసిత ఇంటి కూల్చివేతదారులను కఠినంగా శిక్షించాలి
- కలెక్టరేట్ వద్ద బాధితులు చేపట్టిన ధర్నాలో అఖిలపక్ష నేతలు..

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప శివానందపురం ఎస్సీ కాలనీలో వృద్ధురాలు పిచ్చమ్మపై దాడి చేసి ఇంటిని జేసీబీతో కూల్చిన ఘటన ఫోర్జరీ, దోపిడీ, బందిపోటు తరహాగా ఉన్నప్పటికీ పోలీసుల చర్యలు నామ మాత్రమేనని, నిందితులందరిని కఠినంగా శిక్షించాలని, నిరాశ్రయులుగా మారిన పిచ్చమ్మ కుటుంబానికి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. కడప కలెక్టరేట్ వద్ద గురువారం ఇంటి కూల్చివేత బాధిత పిచ్చమ్మ కుటుంబ సభ్యులు చేపట్టిన ధర్నాకు వివిధ రాజకీయ పక్షాల, ప్రజా సంఘాల నేతలు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యన్. వెంకట శివ, రాయలసీమ ఎస్సీ, ఎస్టీ మానవ హక్కుల వేదిక నేత జే.వి.రమణ, బీసీ మహాసభ నేత అవ్వారు మల్లికార్జున, వక్ఫ్ బోర్డు బోర్డు జేఏసి నేత బాబు భాయ్, బి ఎస్ పి నాయకులు సగిలి గుర్రప్ప, కాంగ్రెస్ పార్టీ మామిళ్ళ బాబు, లోక్ సత్తా శ్రీకృష్ణ ,ఆర్ సి పి నేత ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డబ్ల్యూ రాము, ఆర్ఎస్పి నాయకులు గోపి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, సి హెచ్ ఆర్ డి శివారెడ్డి, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నాయకులు సి ఆర్ వి ప్రసాద్, ఆంజనేయులు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి,డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మునయ్య, యేసు రత్నం, మహిళా సంఘాల నేతలు భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవి, ప్రజా సంఘాల నేతలు చాంద్ బాషా, విజయ్ కుమార్ లు మాట్లాడుతూ కడప శివానందపురంలో డోర్ నెంబర్ 86/113 గల ఇంట్లో 1976 నుంచి స్థిర నివాసంతో జీవనం కొనసాగిస్తున్న భూమన పిచ్చమ్మ తన మనువరాలి పెళ్లి కోసం బాలగురువయ్య దగ్గర 4లక్షల డబ్బులు అప్పుగా తీసుకున్నారన్నారు. 2019 డిసెంబర్ లో ఇచ్చిన ఈ అప్పులోకి అసలు,వడ్డీ మొత్తం 20 లక్షల రూపాయలు చెల్లించాలని పదే పదే బెదిరిస్తూ, ఓ నకిలీ ఇంటి విక్రయ డాక్యుమెంట్ క్రియేట్ చేసి ఇల్లును అమ్మినారని ఈ నెల 18వ తేదీన వృద్ధురాలు పిచ్చమ్మ మరియు పోలీయో వికలాంగురాలు కూతురు వెంకటసుబ్బమ్మ పై దాడి చేసి ఇంట్లోని సామాన్లు, పెట్టెలో ఉన్న 3 బంగారు ఉంగరాలు, 16 వేల డబ్బులు, డాక్యుమెంట్స్ తో సహా వస్తువులన్నింటిని టాటా లగేజ్ ఆటోలో వేసుకొని ఇంటికి బీగం వేసుకొని బాలగురువయ్యతో పాటు మరో 10 మంది లూటీ/దోపిడీ చేశారన్నారు. తమకు న్యాయం చేయాలని పిచ్చమ్మ 19న తేదిన సోమవారం జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించి కొడుకు కూతురుతో సహా వృద్ధురాలు పిచ్చమ్మ రిమ్స్ పోలీస్ స్టేషన్కు వెళ్తే మీ డాక్యుమెంట్స్ తీసుకురండి.. వాళ్ళ దగ్గర అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి. ఆ స్థలం వారిదే మీరు అక్కడ నుంచి, ఆ ఇంటిని, ఆ స్థలంను వదిలేసి వెళ్లిపోండి అంటూ వడ్డీ వ్యాపారస్తులకు అండగా సీఐ, ఎస్ఐలు బెదిరించి పంపారు. 21వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో మరో మారు పిచ్చమ్మ, ఆమె కూతురు పోలియో వికలాంగురాలు వెంకటసుబ్బమ్మ పై దాడి చేసి బెదిరించి రాళ్లపై పడేసి జేసీబీతో వారి కళ్ళముందే ఇంటిని కూల్చివేశారన్నారు. దుర్మార్గుల బారి నుంచి పోలీసులు న్యాయం చేస్తారనుకుంటే అక్రమార్కులకు, వడ్డీ వ్యాపారస్తులకు మద్దతిస్తూ పిచ్చమ్మ ఇంటి కూల్చివేతకు ప్రత్యక్షంగా,పరోక్షంగా కారకులైనారన్నారు. పిచ్చమ్మకు న్యాయం చేయాలని అఖిలపక్షం నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టామని, కడప తహసిల్దార్ విచారించి ఆ స్థలం పిచ్చమ్మదే అని నిర్ధారించారని, బాలగురువయ్య ఫేక్ డాక్యుమెంట్ క్రియేట్ చేసుకొని కొడుకు బాల కుమార్ కు అక్రమంగా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటిని కూల్చివేయడం సరికాదనీ తాహసిల్దార్ నివేదిక ఇచ్చారన్నారు. 25 న రాత్రి పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఐ ఆర్ నెం. 113/2025లో కేవలం బెయిలబుల్ సెక్షన్లు మాత్రమే నమోదు చేసి మరో మారు నిందితులకు అండగా రిమ్స్ సీఐ,ఎస్ఐ లు అండగా నిలబడటం దుర్మార్గకరమన్నారు. నిందితులందరిపై ఫోర్జరీ, రాబరీ, డెకాయిట్, ఆస్తి సంబంధిత కఠిన నేరాల నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసును ఆల్టర్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అడుగడుగునా అక్రమార్కులకు అండగా నిలిచిన కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ సీఐ సీతారామి రెడ్డి, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ లను కఠినంగా శిక్షించాలన్నారు. వెంకటసుబ్బయ్య ఇంటికి సంబంధించి కడప మున్సిపల్ కార్పొరేషన్ లో అక్రమంగా ఇంటి పన్నులు మార్చిన వారిని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన వారిని, అడ్డగోలుగా కరెంటు బిల్లు మార్చిన వారి పై తగు చర్యలు చేపట్టాలన్నారు. నిరాశ్రయులైన పిచ్చమ్మ కుటుంబానికి వారి సొంత స్థలంలోనే ప్రభుత్వమే ఇల్లు నిర్మించివ్వాలన్నారూ. నిందితుల నుండి ఇంటి కూల్చివేత నష్టపరిహారం చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. వృద్ధురాళ్ళ పై దాడి చేసి ఫోర్జరీ డాక్యుమెంట్లతో 10 లక్షల రూపాయలు పైబడిన పక్కా ఇంటిని కూల్చివేసి డబ్బు, బంగారం, డాక్యుమెంట్లతో సహా దోపిడి చేసినటువంటి నిందితులందరిపై ఫోర్జరీ, రాబరీ, డెకాయిట్, ఆస్తి సంబంధిత కఠిన నేరాల సెక్షన్లతో కేసు ఆల్టర్ చేసి బాల గురువయ్య, బాలచంద్ర, బాలకుమార్, బాలుడు, మురళి, ఓబులేసు, ఓబులపతి, లక్ష్మీదేవి, బాలశివమ్మ, భారతి తదితరులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ అమానుష ఘటన లో ప్రత్యక్షంగా భాగస్వామ్యమైన టాటా ఏసీ లగేజ్ ఆటో, జెసిబి లను సీజ్ చేసి వీటి డ్రైవర్లను, యజమానులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి నేర ఘటనల పట్ల పోలీసుల నిర్లక్ష్యం సహించరానిదని, ఐజి, డీజీపీ తదితర ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పిస్తామన్నారు. అన్ని విధాలుగా పిచ్చమ్మ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన ను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం డిఆర్ఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాధిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మ వారి కుటుంబ సభ్యులు వెంకట సుబ్బమ్మ, వెంకట సుబ్బయ్య, మునిసుబ్బమ్మ, సతీష్, దీప్తి, నరసింహులు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడుదాం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అధికారులు సూచించారు. ప్రకృతిని పరిరక్షించుకోవడంలో పౌరులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలికిరి మండలంలోని నగిరి పల్లిలో అధికారులు 2700 మొక్కలునాటారు. కార్యక్రమంలో ఏపీడీ, ఎంపీడీవో, ఏపీవో, ఈసీ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

- విశాలాంధ్ర-కలికిరి

6వేలు వేతనం - 3నెలల బకాయి

- ప్రభుత్వ పాఠశాలల ఆయా యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా (స్కావెంజర్స్) నైట్ వాచ్మెన్లుగా పనిచేస్తున్న కార్మికులకు బకాయిపడిన 3నెలలు వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ పాఠశాలల యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి డీఆర్వో విశ్వేశ్వరనాయుడు గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా ప్రభుత్వ పాఠశాలల ఆయా యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ చాంద్బాషా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌసియా నాగలక్ష్మి లు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కంటింజెంట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలు చేయాలని, నాలుగో తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని, రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చే 6000 వేతనం నెలల తరబడి బకాయిలు పెడితే ఎలా కుటుంబాన్ని పోషించుకోవాలి బ్రతకాలని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా అధికారపార్టీ పెద్దలు చిరుద్యోగులపై వేధింపులకు పాల్పడడం మానుకోవాలని హితవుపలికారు. పేదరిక నిర్మూలన కోసం గంటల తరబడి ఉపన్యాసం ఇచ్చే అధికార పార్టీ నాయకులకు 6వేలతో నెలరోజులు బ్రతికి చూపించాలని సవాలు విసిరారు. ఎంఎల్ఏ జీతం 2లక్షలు, మంత్రి, ఎంపీ జీతాలు 4లక్షలు తీసుకుంటూ 6వేలు వేతనాలు కూడా చెల్లించలేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు పి సుబ్బరాయుడు,ఉద్దె మద్దిలేటి జిల్లా కార్యదర్శి లింగన్న ప్రభుత్వ పాఠశాలల ఆయాలు వెంకటేశ్వరి బీబీ మోహన్ వరలక్ష్మి నాయుడు తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం లోని పరిధిలోనే కస్తూర్బా పాఠశాలలో మల్లేపల్లె పలుగురాళ్లపల్లె పంచాయతీ పశు వైద్యశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి మండలాభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి, తెలుగుదేశం పార్టీ చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరితాంధ్రప్రదేశ్‌గా మొక్కలు నాటి కాపాడుదాం ప్రపంచ పర్యావరణ పరిరక్షణతో గ్రామాల అభివృద్ధి విరివిగా చెట్లు నాటండి ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చట్టం ప్రకారం ప్లాస్టిక్ నిరోధించండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ పచ్చని చెట్లకు నీరు పోసి వన మహోత్సవ కార్యక్రమం జయప్రదం చేశారు. చెట్లు విరివిగా పెంచడం వల్ల వర్షాలు వచ్చే ఆస్కారం ఉందని పచ్చని చెట్లను మనము కాపాడాలని ప్రతి ఒక్కరూ చెట్లు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ రహిత గ్రామం, పట్టణంగా ఉండేటట్లు అందరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరి పాఠశాల ఎస్ఓ సోమిరెడ్డిపల్లి అనూష, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీయపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, యల్లటూరి, సాంబశివరెడ్డి, పూజా శివ యాదవ్, ఉపాధి ఏపీవో హరికృష్ణ, వెలుగు ఏపిఎం శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, వెంకటేష్ అంగన్వాడి సూపర్వైజర్, ప్రత్యూష మల్లెపల్లె సర్పంచ్, భర్త చిలమల నారాయణ యాదవ్, ముడమాల సర్పంచ్ భర్త వేమిరెడ్డి మునిరెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సగినేని పోతులూరయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయికుమార్, పశువైద్యశాల, అధికారి శిరీష, తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్, వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సొంతింటి కల నెరవేర్చే వరకు పోరాటం ఆగదు

- ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలి
- రాజోలి నిర్మాణం త్వరితగతిన చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలె వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు నియోజకవర్గ సమస్యల పైన సమర శీల ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలె వెంకటసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన ప్రజలకు ఒరిగిందేమీ లేదని. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని వారన్నారు. నిరుద్యోగ యువతకు, రైతాంగానికి, విద్యార్థి లోకానికి, కార్మికులకు గాని మొండి చేయి చూపే విధంగా ఈ కూటమి ప్రభుత్వం విధానాల అవలంబిస్తుందని తెలిపారు. 1995 నుండి ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ తెస్తున్నామని చెప్తున్నారని. ప్రభుత్వాలు మారిన పాలకవర్గాలు మారిన ఎక్కడ వేసినా గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. అదేవిధంగా టెక్స్టైల్ పార్కును అభివృద్ధి చేయాలని, గండికోట ముంపు వాసులకు పూర్తి పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని, కొండాపురంలో అన్ని రకాల రైలు ఆపాలని,రాజోలి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం పై పేర్కొన్న డిమాండ్ల త్వరితగతన ప్రభుత్వ నెరవేర్చాలని బుధవారం కొండాపురం లో జరిగినటువంటి నియోజకవర్గ మహాసభల లో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఆనంతరం నూతన నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శిగా మిడుతూరు ప్రసాదు, కోశాధికారిగా మనోహర్ బాబు 15 మంది కార్యవర్గ సభ్యులను, 31మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి ప్రసాదు, పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, పట్టణ కోశాధి కారి సంతోష్, సుమన్, నాగేంద్ర పాల్గొన్నారు.

ఏడాదైనా నిరుద్యోగులకు ఒరిగిందేమిటి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన నిరుద్యోగులకు ఏం చేశారని సంబరాలు చేసుకున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కు ముందు మేం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం, మెగా డీఎస్సీ విడుదల చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం నిరుద్యోగ భృతి 3000 ఇస్తాం, అని నిరుద్యోగుల ఓట్లు దండుకొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగాలు ఇవ్వడం దేవుడెరుగు 2లక్షల 60వేల మంది వాలంటీర్ల ను రోడ్డున పడేశారు. అలాగే ఎండీయు వాహనాలను కూడా రద్దుచేసి ఈ ప్రభుత్వం ఏం మూటకట్టు కుందని ఆయన అన్నారు. మెగా డీఎస్సీ అని చెప్పి ఆరునెలల కాలంగా రోజుకో మాట మార్చి మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా 28వేల ఉపాధ్యాయ పోస్టులు ఉంటే కేవలం 16347 మా త్రమే విడుదల చేసి అందులో ఎడిట్ ఆప్షన్ లేదు అలాగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఒక నిమిషం ఆలస్యం అయిన అనుమతిం చం అనడం దుర్మార్గమని ఆయన అన్నా రు. అలాగే నిరుద్యోగ భృతి 3000 ఇస్తా మని హామీ ఇచ్చి నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదని వారు ఆరోపించారు. అలాగే రాష్ట్రం లో ఖాళీగా ఉన్న లక్షా 50వేల ఉద్యోగాలను ఇంకెప్పుడూ భర్తీ చేస్తారని ఆయన ఆరోపించారు. ఇకనైనా నిరుద్యోగులను మభ్యపెట్టే మోస పూరితమైన మాటలు ఆపి ఉద్యోగం, ఉపాధి లేదా నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మోసపు మాటలు అపి నిరుద్యోగులకు చెప్పిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-సంబేపల్లె: బీడు భూముల్లో ఖాళీ స్థలాలలో ఇండ్ల వద్ద కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదా మని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చెముడూ రి దిలీప్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాలలో మొక్కలు నాటి చెట్లయొక్క ప్రాముఖ్యత పర్యావరణం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి వారి పుట్టినరోజు నాడు కనీసం ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలన్నారు. చెట్లను నరకడం వల్ల వాటిని కాల్చడం వల్ల పర్యావరణమును కాలుష్యం చేసిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన కాలుష్య కారకాల గురించి, కాలుష్య రకాల గురించి, కాలుష్య నియంత్రణ మార్గాల గురించి, పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-సుండుపల్లె: ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో చిట్టిగారి రమేష్ బాబు ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప ర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటు అందించి ఆరోగ్యవంత మైన సమాజాన్ని నెలకొల్పేందుకు కృషి చే యాలన్నారు. ప్రతి ఇంటి ముందు కనీసం రెండు మొక్కలు నాటి, వాటిని సంర క్షించుకోవడం వల్ల పచ్చదనాన్ని పెంపొం దించుకోవచ్చున న్నారు. మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసు కొని వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ స్టేషన్ సిబ్బంది శివ, పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొక్కల పండుగ

- పర్యావరణ పరిరక్షణకు చెట్లే కీలకం
- చైర్మన్ మూల హర్షవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రపంచ పర్యావరణ దినోత్సవ నేపథ్యంలో పట్టణంలోని సుందరయ్యనగర్ ప్రాంతంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ శేషఫణి పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. చెట్లు ప్రగతికి మెట్లు అన్న నినాదంతో పచ్చదనం పెంపుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మనం కూడా అందులో భాగస్వాములమై పచ్చదనం పెంపుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. విపరీతమైన కాలుష్యాల కారణంగా ఓజోన్ పొరకు సైతం రంధ్రాలు పడిన నేపథ్యంలో వృక్షాలను పెంచి పోషించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పుల్లయ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

ఓదివీడులో ఘనంగా మల్లెమ్మ జాతర

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని ఓదివీడు కస్పా లో వెలసిన మల్లమ్మ జాతర గురు వారం రాత్రి జరుగునని కార్యనిర్వాహక సభ్యులు తెలి పారు. ఇటీవల అతి పురాతన నమైన మల్లెమ్మ దేవాలయాన్ని మరమ్మతులు చేపట్టి నూతన దేవాలయంగా మార్చడం జరిగింది. ఈ సందర్భంగా జాతర నిర్వహించాలని గ్రామంలో పెద్దలు నిర్ణయించడం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారికి గ్రామంలో ప్రజలు బోనాలు బట్టి మొక్కుబడులు తీర్చుకుంటారు. అయితే గురు వారం జూన్ 5వ తేదీన అమ్మవారికి అభిషేకము, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. రాత్రి అమ్మవారికి చెక్క భజనలతో, కోలాటాలతో చాందిని బండ్లతో అమ్మవారి గుడి చుట్టూ ప్రదర్శనలు చేయడం జరుగుతుంది. కాబట్టి మండలంలోని ప్రజలంతా ఈ జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి దీవెనలు అందుకోవాలని కార్యనిర్వాకులు కోరారు.

మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు శుక్రవారం ఉదయం 9 గంటలకు కడప రోడ్డు మేధా కాలేజ్ సమీపంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర స్వగృహానికి కూటమి నేతలు, కార్యకర్తలు, కమిటీ డైరెక్టర్లు, చేరుకోవాలి స్వగృహం నుండి బయలుదేరి శ్రీకృష్ణదేవరాయల కూడలిలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణదేవరాయులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర డైరెక్టర్లతో సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చెరుకొని ప్రమాణ స్వీకారం నిర్వహిస్తారు. అనంతరం పెద్ద ఎత్తున జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో భోజన ఏర్పాట్లు నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ చెట్టును నాటాలి: భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టును నాటాలి అని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వన మహోత్సవ దినం సందర్భంగా మన వంతుగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని జమ్మలమడుగు ప్రొద్దుటూరు రోడ్డు బైపాస్ దగ్గర నుంచి మొక్కలు నాటి కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టును నాటాలని నవ్యాంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని అన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా మన జమ్మలమడుగు మున్సిపాలిటీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయినటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరవలసిందిగా గూడెం చెరువు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం గూడెం చెరువు గ్రామం రాజీవ్ కాలనీలో గూడెం చెరువు ఉపాధ్యాయులు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అనేక సౌకర్యాలను వివరిస్తూ, నాణ్యమైన విద్యను బోధిస్తామని లక్షలు ఖర్చు పెట్టి కార్పొరేట్ పాఠశాలలో చేరడం ఎందుకని, ప్రభుత్వ పాఠశాలలోనే ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు మంచి విద్యను మీ పిల్లలకు అందజేస్తామని ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నాడని, ఉన్నత పాఠశాలలో ప్రతి సబ్జెక్టు కు ఒక ఉపాధ్యాయుడు ఉన్నాడని,అలాగే స్మార్ట్ టీవీలు ,ఐఎఫ్ పిలు ఉపయోగించి బోధన కొనసాగిస్తున్నామని,చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, తద్వారా మీ పిల్లలు సర్వతోముఖాభివృద్ధికి చెందగలరని హామీ ఇస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గురుకుమార్, పార్థ సారథి, వెంకటసుబ్బయ్య, రామయ్య, విద్యాసాగర్, హనుమాన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-రాయచోటి: ప్రపంచ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు ప్రాముఖ్యతపై ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవ థీమ్ ప్లాస్టిక్ నిషేధిద్దాం నేపథ్యంలో ప్లాస్టిక్ రహిత పర్యావరణ నిర్మాణంపై అవగాహన పెంచే దిశగా పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానికి నీరందించడం ద్వారా ప్రకృతికి కృతజ్ఞత తెలిపినవారవుతాం అని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు అవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ప్రెస్ అకాడమీ లక్ష్యం

- రాజంపేట ప్రెస్ క్లబ్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం
- ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్ కుమార్

విశాలాంధ్ర-రాజంపేట: జర్నలిస్టుల సంక్షేమమే ఏపీ ప్రెస్ అకాడమీ లక్ష్యమని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. గురువారం విజయవాడ మొగల్రాజపురం సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రెస్ అకాడమీ అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాత్రికేయులకు శిక్షణా తరగతులు నిర్వహించి జర్నలిజంపై అవగాహన కల్పిస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్, ఇంటి స్థలాలను అందజేస్తామన్నారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల ఉద్దేశించి మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల పరిధిలో జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని కొనియాడారు. గత కొంత కాలం నుండి నిర్మాణ దశలోనే ఆగిపోయిన రాజంపేట ప్రెస్‌క్లబ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని రాజంపేట ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు భాస్కర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తా అన్నారు. రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కళాంజలి అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద శివయ్య, నియోజకవర్గ కమిటీ సభ్యులు కొమ్మినేని మధుసూదన్, చామంచి వెంకటసుబ్బయ్య, పోగట తోటి శివ తదితరులు పాల్గొన్నారు.

షర్మిలా రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

- డీసీసీ అధ్యక్షురాలు విజయ జ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం కడప డిసిసి ప్రెసిడెంట్ విజయ జ్యోతి, కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం డిసిసి ప్రెసిడెంట్ విజయ జ్యోతి ఇందిరా భవన్, కడపలో కో ఆర్డినేటర్లు, డిసిసి కమిటీ సభ్యులు, మండల ప్రెసిడెంట్లు, మైనారిటీ నాయకులతో నిర్వహించారు. సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ (గురువారం) పిసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మిలా రెడ్డి కడప పర్యటన కార్యక్రమం ఐఎంఎ హాల్లో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 వరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పదవులు పొందిన నాయకులతో వ్యక్తిగతంగా షర్మిలమ్మ క్షేత్ర, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పార్టీ బలోపేతం గురించి మాట్లాడతారన్నారు. పార్టీని బలపరచాలని, గ్రామాలకు సందర్శించాలని, స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు సూచనలు ఇవ్వబడ్డాయి. కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుంది. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని పార్టీ కార్యాలయంలోకి అనుమతించరన్నారు. పిసిసి జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అలీ ఖాన్, డిసిసి. వైస్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ పార్టీ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్లు మీగడ అశోకరెడ్డి, ఇర్ఫాన్‌బాష, ప్రధాన కార్యదర్శి గౌస్‌పీర్, వైస్ ప్రెసిడెంట్ కదిరి ప్రసాద్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుశీల్‌కుమార్, విజయ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా చైర్మన్ మామిళ్లబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేత కడప

విశాలాంధ్ర-పులివెందుల: గుంటూరు కేంద్రంగా జూన్ 2 వతేది నుంచి 4వ తేది వరకు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప జిల్లా విజయం సాధించింది. లీగ్ మ్యాచ్ లో నెల్లూరు పైన 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం మీద 118 పరుగులు తో, సెమీఫైనల్ లో శ్రీకాకుళం పై 38 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169/4 పరుగులు సాధించగా చిత్తూరు జట్టు 16 ఓవర్లు ముగిసే సరికి 135/6 పరుగులు సాధించడంతో కడప జట్టు చిత్తూరు జట్టుపై 34 రెండు తేడాలతో విజయం సాధించి రాష్ట్రస్థాయి టోర్నీని సాధించింది. కడప జట్టు అది నుంచి సమిష్టిగా రాణిస్తూ ప్రత్యర్థి జట్టుపై విజయం సాధిస్తూ అమరావతి జర్నలిస్ట్ కప్ ను కడప జట్టు కైవసం చేసుకుంది. విజేత కడప జట్టు సభ్యులు బి.రామసుబ్బారెడ్డి కెప్టెన్(నేటి దినపత్రిక సూర్య బ్యూరో), భాస్కర్ రెడ్డి వైస్ కెప్టెన్(ప్రజాశక్తి),సురేంద్ర యాదవ్(10 టివి స్టాఫ్ రిపోర్టర్) జి.వి.రమణారెడ్డి (వార్త),శేషు(పబ్లిక్ టుడే),మధు(నేటి దిన పత్రిక సూర్య),మాధవ్ రెడ్డి(సాక్షి), ఓబులేష్ (ఐ న్యూస్),జయ ప్రసాద్(సాక్షి), అరుణ్ కుమార్(మన జన ప్రగతి),షరీఫ్ పటాన్(బిఆర్ కే న్యూస్),సురేష్(టీవీ 9),శ్రీనాథ్ రెడ్డి(కెటి వి ఎండి). విజేతలు అయిన కడప జట్టుకి రన్నరప్ అయిన చిత్తూరు జట్టులకు జేసాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడండి: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఏనుగుల దాడినుండి ప్రజలను కాపాడాలని రాజ్యసభ మా జీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఏనుగుల భీభత్సం ఎక్కువైందని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, పంట నష్టం ఎక్కువగా జరుగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆహారం, నీటి కొరత తదితర కారణాల వల్ల అడవులలో వుండాల్సిన ఏనుగులు సమీపంలోని గ్రామాల్లోకి రావడం, పంటలు ధ్వంసం చేయడం, మనుషులను చంపడం ఎక్కువైందని అన్నారు. చిత్తూర్ జిల్లా, ఐరాల మండలం నాగంవాండ్లపల్లి వద్ద బుధవారం గణపతి అనే రైతు పొలాన్ని ఏనుగులు ధ్వంసం చేయడమే కాకుండా ఆయనను కూడా చంపివేశాయన్నారు. ఈ దుర్ఘటనలు చిత్తూర్, అన్నమయ్య, విజయనగరం జిల్లాలలో తరచుగా జరుగుతున్నాయని తెలిపారు. రైతులు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని న్నారు. కర్నాటక నుండి తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియకుండా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర,వికసిత ఆంధ్ర డైలాగులు మాని ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

సతీష్‌ను కలిసిన అంజాద్ బాషా



విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో గురువారం శాసన మండలి మాజీ ఉపాధ్యక్షులు సతీష్‌రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయాల నేపధ్యంలో వివిధ అంశాలపై చర్చించారు. తాను మర్యాదపూర్వకంగా సతీష్‌రెడ్డిని కలిసినట్లు అంజాద్‌బాషా ఈ సందర్భంగా వెల్లడించారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు కోఆర్డినేటర్ ఖాదర్ వల్లి

విశాలాంధ్ర-కడప వైవీయూ: రేపటి తరానికి అందమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించాలని ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు చిత్తూరు, అన్నమయ్య, వైయస్సార్ కడప జిల్లాల సమన్వయకర్త ఖాదర్ వల్లి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' సందర్భంగా గార్డెన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఖాదరవల్లి మాట్లాడుతూ భూమి, నీరు,గాలి ఉండాలంటే ప్రజల అలవాట్లల్లో, ఆలోచనల్లో మార్పులు రావాలన్నారు. ఆచార్య మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బయోడైవర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో ఎర్రచందన మొక్కల పెంపకము పర్యవేక్షణ జరుగుతోందన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఇకపై నిత్య జీవితంలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించబోమని ప్రతిజ్ఞ చేశారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ డీన్ ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రారెడ్డి, జర్నలిజం అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, బోటనీ అధ్యాపకులు డాక్టర్ రాజగోపాల్ రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, డాక్టర్‌బాబు స్కాలర్లు పాల్గొన్నారు.

ఇండియా సిమెంట్స్ పరిసరాల్లో మొక్కలు నాటిన ఆర్డీఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: 52వ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని చిలమకూరు ఇండియా సిమెంట్స్ కర్మాగార పరిసరాల్లో జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ మొక్కలు నాటారు. ఇందులో భాగంగా 200 పండ్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ పరిశ్రమ ప్రతినిధులు, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వినియోగం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని ఆమె గుర్తుచేశారు. కార్యక్రమంలో పరిశ్రమ విపి సుబ్రమణ్యం, హెచ్ఆర్ హెడ్ నాగిరెడ్డి, మహిళా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

సురేష్ కుటుంబానికి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శ



విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని నగరి గుట్ట పట్టణ ప్రాథమిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుటుంబాన్ని రామతులసమ్మ ఆసుపత్రి ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ మధ్య కాలంలో సురేష్ కుమార్తె చిన్నారి నేసే మౌనిక ఆకస్మిక మరణం చెందడం ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది. చిన్నారి మృతి పట్ల డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి సంతాపం తెలిపి సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలోనూ మరణించిన వెంటనే స్పందించి నేత్రదానం చేయడం అభినందనీయం అని అభినందనలు తెలిపారు. నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యశాల ల్యాబ్ టెక్నీ షియన్ నరేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి. నెం.1882 / 2019-ఇ1, తేది:05.06.2025

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు నెం.43&44 / 2025-26/E1, dt: 05.06.2025

ప్రొద్దుటూరు పురపాలక సంఘము - సాధారణ నిధుల క్రింద రూ.5.88 లక్షలతో 2 పనులు చేపట్టుటకు అర్హులైన వారి నుండి టెండర్లు ఆన్లైన్లో పిలువడమైనది. షెడ్యూలు డౌన్లోడింగ్ ప్రారంభ తేది: 06.06.2025 ఉ॥ 10.00 గంటల నుండి, షెడ్యూలు డౌన్‌లోడింగ్ ఆఖరు తేది: 09.06.2025 సా॥ 3.00 గంటల వరకు, షెడ్యూలు స్వీకరించుటకు ఆఖరుతేది: 09.06.2025 సా॥ 3.30గంటల వరకు అర్హత ప్రమాణాలు, నియమ నిబంధనలు తదుపరి వివరములు కొరకు www.apeprocurement.gov.in నందు 'ఇ' ప్రొక్యూర్మెంటు ప్లేస్లో పొందవచ్చును.

కాంటాక్ట్ సెల్ నెం.9849908181 మునిసిపల్ ఇంజనీరు, ప్రొద్దుటూరు మునిసిపాలిటీ, ప్రొద్దుటూరు.

కమిషనరు,
ప్రొద్దుటూరు పురపాలక సంఘము